మహబూబాబాద్ రూరల్: మానుకోటలోని నిజాం చెరువు వద్ద గణనాథుల నిమజ్జనాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు, ఎమ్మెల్యే మురళీనాయక్

జిల్లా కేంద్రంలో నిజాం చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

మరిపెడ: తానంచర్లలోని వినాయకుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి: మట్టి వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న నిర్వాహకులు, అభినందిస్తున్న జడ్పీ సీఈవో నర్మద

గంగారం: గణనాథుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న చైతన్య యూత్ కమిటీ సభ్యులు, భక్తులు

డోర్నకల్: బతుకమ్మ చెరువు వద్ద వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

తొర్రూరు: నిమజ్జనం కోసం వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఇనుగుర్తి: గణనాథుడి శోభాయాత్రలో నెత్తిన బోనంతో కోలాటం వేస్తున్న మహిళలు

నర్సింహులపేట: నిమజ్జనం కోసం వినాయ విగ్రహాన్ని తీసుకెళ్తున్న సంఘం సభ్యులు

గణనాయకా సెలవిక..

- గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు
- అంబరాన్నంటిన నిమజ్జన వేడుకలు
- కనులపండువలా శోభాయాత్రలు
- డప్పుచప్పుళ్లు, నృత్యాలతో కేరింతలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

తొమ్మిది రోజుల పాటు విశేష పూజ లందుకున్న గణనాయకుడికి జిల్లావాసులు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాలను ఉంచి, మహిళలు నెత్తినబోనాలతో కోలాటం వేసుకుంటూ కనుల పండువలా శోభాయాత్రలు తీశారు. దారి పొడువునా డప్పు చప్పుళ్లు, నృత్యాలు, విన్యాసాలతో చిన్నాపెద్దా కేరింతలు కొట్టారు. గణనాథులకు ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. వాడవాడలా ప్రతిష్ఠించిన ప్రతిమలను అందంగా అలంకరించిన వాహనాల్లో తరలించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నిజాం చెరువు, తొర్రూరు, మరిపెడ, కేసముద్రం, కురవి మండల కేంద్రాల్లో నిమజ్జనం చేశారు. 'జై బోలో గణేశ్ మహరాజ్‌కీ.. గణపతి బప్పా మోరియా..' అంటూ నినదిస్తూ గంగమ్మ ఒడికి సాగనంపారు. ఎక్కడ ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మదర్ థెరిసా సెంటర్ వద్ద, వివిధ కూడళ్లలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గణనాథుల కోసం ఆహ్వాన కమిటీ ద్వారా ప్రాంగణం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ వినాయక మండపం వద్ద ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, ఆనందంగా వినాయక నిమజ్జనం నిర్వహించాలన్నారు. నిజాం చెరువు వద్ద నిమజ్జన ప్రదేశాన్ని ఎమ్మెల్సీ రవీందర్ రావు సందర్శించి, మున్సిపల్, జిల్లా పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసులు నిమజ్జన ప్రాంతాల్లో పర్యవేక్షించారు. గార్లలోని అంబేద్కర్‌నగర్‌లో వినాయక మండపం వద్ద కమిటీ సభ్యులు ఏర్పాటు చెసిన అన్నదాన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. మరిపెడ మండలంలోని తానంచర్లలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరిపెడ మున్సిపల్ పరిధిలోని మాకుల చెరువులో నిమజ్జనాన్ని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ రాత్రి పరిశీలించారు. తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి దంపతులు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో సిద్ధి వినాయక మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ పాల్గొని ప్రారంభించారు. ఆదిదేవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని లడ్డూను కేసముద్రం స్టేషన్‌కు చెందిన రైల్వే ఉద్యోగి కల్లెపల్లి శిరీష రూ.4,51,116కు వేలం పాటలో కొనుగోలు చేశారు. కురవిలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుడి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గంగారం మండలం కోమట్లగూడెంలోని కోదండరామాలయంలో గణపయ్య లడ్డూను అదే గ్రామానికి చెందిన తాళ్ల రంజిత్ దక్కించుకున్నాడు. లడ్డూ వేలంలో 268 మంది ఒక్కొక్కరు రూ.101తో కొనుగోలు చేసిన టోకెన్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని కోదండరామాలయం సేవా కమిటీ సభ్యులు భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు అందజేశారు. చైతన్య యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి వద్ద లడ్డూను ఎదల్లపల్లి భిక్షపతి-రమ దంపతులు రూ.7500లకు వేలం పాటలో దక్కించుకున్నారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 16

మరిపెడ: మున్సిపల్ కేంద్రంలో గణేశ్ విగ్రహం ఊరేగింపులో భక్తులు

బయ్యారం: శివాలయంలో అన్నదానం ప్రారంభిస్తున్న సీఐ రవికుమార్

గూడూరు: నిమజ్జనానికి తరలుతున్న గణపయ్య

కేసముద్రం: నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

గార్ల: అన్నదానం ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్

నెల్లికుదురు: ఆకేరువాగు వద్ద నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న మండల ప్రత్యేకాధికారి మరియన్న

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB TECHNICIANS-BOYS,
★PHARMACY BOYS (మందుల షాపు)
★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

భారీ వాహనాల రాకపోకలు నిలిపివేత

డోర్నకల్, సెప్టెంబర్ 16: మండలంలోని ముల్కలపల్లి శివారు ఆకేరు వాగుపై పాత బ్రిడ్జి నుంచి సోమవారం అధికారులు భారీ వాహనాల రాకపోకలు నిలిపివేశారు. బైకులు, ఆటోలు, కార్లు, మాత్రమే ప్రయాణించాయి. భారీ వాహనాల వల్ల బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉన్నందున రాకపోకలు నిలిపి వేసినట్లు అధికారులు తెలిపారు.

ఆలయానికి ఎలక్ట్రికల్ సామగ్రి అందజేత

కేసముద్రం, సెప్టెంబర్ 16: మండలంలోని తొర్యాతండా జీపీ పరిధిలోని దుర్గమ్మ గుడికి అదే తండాకు చెందిన హర్టికల్చర్ అధికారి వాంకుడోత్ రమేశ్ ఎలక్ట్రికల్ సామగ్రిని సోమవారం అందించినట్లు సింగిల్ విండో డైరెక్టర్ గుగులోత్ రాంజీనాయక్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఎలక్రికల్ సామగ్రి అందించిన రమేశ్‌ను తండావాసులు రాము, రవి, విజేందర్, రవీందర్, లాలు అభినందించారు.

వివాహితపై లైంగిక దాడి

పోలీసుల అదుపులో ఇద్దరు యువకులు

కేసముద్రం, సెప్టెంబర్ 16: మండలంలోని ఓ గ్రామంలో వివాహితపై లైంగిక దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 10న ఓ గ్రామానికి చెందిన వివాహిత భర్త పనికి వెళ్లగా, ఒంటరిగా ఉండడంతో ఇద్దరు యువకులు ఇంట్లోకి చొరబడి ఆ మహిళపై లైంగికదాడి చేశారు. విషయాన్ని బాధితురాలు కుటుంబ సభ్యులకు తెలుపగా, తగిన ఆధారాలతో ఈనెల 15న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చెరువు మరమ్మతుల పరిశీలన

మరిపెడ, సెప్టెంబర్16: భారీ వర్షాలకు మండలంలోని బీచురాజుపల్లి చెరువు కట్ట, తూములు డ్యామేజ్ అయ్యాయి. గ్రామంలో మరమ్మతులు నిర్వహిస్తుండగా సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు స్థానికులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఆకేరు వరద ఉధృతికి శివారు గ్రామాల్లో పంట పొలాలకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పలువురి గృహాలు దెబ్బతిన్నట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నాతి కృష్ణ, నాయకులు రామన్న, రంగయ్య, రామారావు, రవీందర్, సమ్మిత్ ఉన్నారు.

చెరువు మరమ్మతులను పరిశీలిస్తున్న నవీన్‌రావు

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాలు

కురవి, సెప్టెంబర్ 16: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. సోమవారం మండలంలోని కురవి, అయ్యగారిపల్లి, సీరోలు మండలంలోని కాంపల్లి గ్రామాలను ఉద్యానవన శాఖ అధికారులు సందర్శించారు. రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, పండ్లు, పూల తోటలు, మల్బరీ, కూరగాయలు, అంతర పంటలుగా సాగు చేసుకోవాలన్నారు. మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, సేంద్రియ విధానంతో నాణ్యమైన దిగుబడులు పొందాలన్నారు. అయ్యగారిపల్లిలోని ఆయిల్‌పామ్ గెలల సేకరణ కేంద్రాన్ని సందర్శించి రైతులతో చర్చించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ సిబ్బంది కరుణాకర్, కిశోర్, అగస్టీన్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారులు

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

ప్రజారోగ్య సంచాలకుడు రవీందర్‌నాయక్

కేసముద్రం, సెప్టెంబర్ 16: సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజారోగ్య పంచాలకుడు రవీందర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్, రికార్డులు, గదులను పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో మురళీధర్‌రాజ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రమీల, వైద్యాధికారులు సుధీర్‌రెడ్డి, నాగేశ్వరరావు, సారంగం, లక్ష్మీనారాయణ, నంబి కిశోర్, విజయ రాజ్‌కుమార్, సురేశ్,శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, స్పందన ఉన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న రవీందర్‌నాయక్

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

కురవి, సెప్టెంబర్ 16: మండలంలోని రాజోలు శివారు హర్యతండాకు చెందిన రైతు భూక్యా హతీరాం ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం డోర్నకల్ విజయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాలోత్ రామారావు బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. 10వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఆర్థికసాయం అందిస్తున్న రామారావు

సీతారాం మృతి తీరని లోటు

కేసముద్రం, సెప్టెంబర్ 16: సీపీఎం నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటని పార్టీ మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఏచూరి సంతాప సభలో ఆయన మాట్లాడారు. యువత ఏచూరి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్తినేని పాపారావు, చాగంటి కిషన్, వేల్పుగొండ సావిత్రి, జల్లె జయరాజ్, ఉప్పలమ్మ, లక్ష్మయ్య, దామోదర్‌రెడ్డి ఉన్నారు.

రెండు బైక్‌లు ఢీ..

ఒకరికి తీవ్ర గాయాలు

దంతాలపల్లి, సెప్టెంబర్ 16: రెండు బైక్‌లు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కుమ్మరికుంట్లలో జరిగింది. ఎస్సై పీ రాజు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బొల్లం రమేశ్, ఏరుకొండ విగ్నేశ్ ఆదివారం రాత్రి వేర్వేరు బైక్‌లపై వస్తూ ఎదురెదురుగా ఢీకొనడంతో రమేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. రమేశ్ తండ్రి ఇద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

నేడు ప్రజాపాలన దినోత్సవం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 16: కలెక్టరేట్‌లో నేడు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించనున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు. అనంతరం జాతీయ గీతాలాపన, రాష్ట్ర అధికారిక గీతాలాపన, ప్రభుత్వ విప్‌కు పోలీసుల గౌరవ వందనం, తెలంగాణ ప్రగతిపై ప్రసంగం ఉంటుందన్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

గార్ల, సెప్టెంబర్ 16: ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. తిర్లాపురానికి చెందిన జర్పుల మాన్సింగ్ గార్లకు కూలి పనికి వెళ్లి ఇంటికి వస్తుండగా తిర్లాపురం అండర్ బ్రిడ్జి సమీపలో గుర్తుతెలియని ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మాన్సింగ్ తలకు, కాళ్లు, చెతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో కుటుంబ సభ్యులు ఘటణా స్థలానికి చేరుకొని గార్ల ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మంలోని ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. మాన్సింగ్ తండ్రి ముంతియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చెసున్నట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 16: తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఫోరం జనచైతన్య బస్సుయాత్ర పట్టణంలోని అమర వీరుల స్తూపం వద్దకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. లింగన్న, రాము నాయక్, రమేశ్, హనుమంతు, రామకృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఇనుగుర్తి, సెప్టెంబర్ 16: మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వెనగండ్ల మురళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. చిన్ననాగారం విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, 50కిలోల బియ్యం, రూ.2వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో చెడుపాక ప్రగతివెంకన్న, చెడుపాక యాకూబ్, శేఖర్, సంజీవ, మునిగంటి రమేశ్, కిరణ్ పాల్గొన్నారు.

బియ్యం అందిస్తున్న తల్లిదండ్రులు